# ఆషాఢం అల్లుడు




దానం ఉమాదేవి

కాశ్యప్‌కు ఆనందంగా ఉంది. ఆషాఢం తమను వేరుచేయాలని చూసినా ఊహూ! కుదరలేదు. వెంటనే బయల్దేరితే సాయంత్రం ఆరింటికల్లా అక్కడికి చేరొచ్చు. రేపుదయం బ్యాంక్‌లో రిపోర్ట్ ఇస్తే సరిపోతుంది. శ్రావ్యను కూడా వెంటనే బయల్దేరమని చెప్పాలి.

శ్రావ్యకు కాల్ చేశాడు కాశ్యప్.

"మీ చిన్నతాతగారి ఊరికి నన్ను డెప్యుటేషన్ వేశారు. నాతో పాటే నీవు కూడా బయల్దేరితే ఇద్దరం ఇంచుమించు ఒకేసారి అక్కడకి చేరుకోవచ్చు."

"రావొచ్చునో లేదో అమ్మనడుగుదాం..."


"అత్తగార్లు ఉండకూడదు. అంతేగానీ భార్యాభర్తలుండకూడదని చెప్పలేదెవరూ"

"సరే! అమ్మ వెళ్లమంటే వస్తాను. ఇంతకూ డెప్యుటేషన్ వేశారా! వేయించుకున్నారా?" సందేహంగా అడిగింది శ్రావ్య.

"అవన్నీ చెప్పకూడదు. రహస్యం" అంటూ ఫోన్ కట్ చేశాడు కాశ్యప్.

కాశ్యప్ గుంటూరులో బ్యాంక్ ఉద్యోగి. శ్రావ్యతో వివాహం జరిగి రెండు నెలలైంది. ఆషాఢం రావటంతో శ్రావ్య పుట్టింటికి వచ్చింది. కాశ్యప్‌తో పాటు తల్లిదండ్రులు కూడా ఉంటారు. "అత్తా కోడళ్లు ఒక గడప తొక్కకూడదు ఆషాఢంలో అన్న సెంటిమెంట్ ఉండటం వలన శ్రావ్య తండ్రి జగన్నాథం ఆషాఢం రావటానికి వారం ముందే కూతుర్ని పుట్టింటికి తీసుకువచ్చాడు. ఒక గడప తొక్క కూడదు అంతే కదా! ఇద్దరూ ఒక గడప దాటకూడదు. ఇంతమాత్రానికే శ్రావ్యను పంపించటం ఎందుకు? శ్రావ్యనూ గది దాటి బయటకు రాకపోతే సరిపోతుంది కదా! దాటాల్సి వచ్చినప్పుడు రెండోవాళ్లు కాసేపు బయటికి వెళితే సరి" అంటూ కాశ్యప్ ఎన్ని చెప్పినా ఎవరూ పట్టించుకోలేదు.

అసలు ఎవరు పెట్టారు ఈ పద్ధతి. అయినా పెండ్లైన




రెణ్నెళ్లకే ఆషాఢం రావాలా విసుక్కున్నాడు కాశ్యప్. అసలు తెలుగు నెలల్లో నుండి ఆషాఢాన్ని తీసేస్తే సరి అనుకున్నాడు కసిగా. శ్రావ్య పుట్టింటికి వెళ్లిన తరువాత రోజూ, ఆషాఢం ఎన్ని రోజులు గడిచిందో, ఇంకెన్ని రోజులు గడవాలో లెక్కవేసుకోవటం కాశ్యప్ దినచర్యలో భాగమైంది.

శ్రావ్య చినతాతగారి ఊరైన వినుకొండ బ్యాంక్‌లో స్టాఫ్ కొంతమంది దీర్ఘకాలిక సెలవుపై వెళ్లడంతో అక్కడ సిబ్బంది కొరత ఏర్పడటంతో కాశ్యప్ చేస్తున్న బ్యాంక్ నుండి ఇద్దరిని అక్కడకి డెప్యుటేషన్ మీద పంపించమని ఆర్డర్స్ వచ్చాయి. మేనేజర్‌తో మాట్లాడి ఆ డెప్యుటేషన్ తనకు పడేలా చేసుకున్నాడు కాశ్యప్.

శ్రావ్య, భర్త డెప్యుటేషన్ గురించి తల్లితో చెప్పింది.

"నీవు కూడా బయల్దేరు. నానమ్మకు ఓపికుంటుందో, లేదో, కొత్తల్లుడు కదా! అల్లుడిగారి మర్యాదలు నీవు చూడొచ్చు" అన్నది శ్రావ్య తల్లి భారతి.

"మీరు వస్తున్న విషయం బాబాయికి చెబుతాను" అంటూ జగన్నాథం ఎన్నిసార్లు ఫోన్ చేసినా అటు నుండి ఫోన్ లిఫ్ట్ చేయటం లేదు.

"మామయ్యగారికీ మధ్య బాగా చెవుడొచ్చినట్లుంది" అన్న భార్య మాటలకు అడ్డం వచ్చాడు జగన్నాథం.

"అంత చెవుడేమీ రాలేదు. కాక

పోతే సెల్ దగ్గరుంచుకోడు. ఎక్కడో పెడతాడు. రింగ్ టోన్ కూడా లో వాయిస్‌లో ఉండేది సెలెక్ట్ చేసుకుంటాడు. పిన్ని చేతికి మాత్రం సెల్ ఇవ్వడు. ఎప్పుడో, తెలీక ఏదో నొక్కి దాంట్లోని బ్యాలెన్స్ అయిపోగొట్టిందని ఇప్పటికీ సాధిస్తాడు" అన్నాడు జగన్నాథం నవ్వుతూ.

జగన్నాథం కూతుర్ని బస్సెక్కించాడు. అటు నుండి కాశ్యప్ బయల్దేరాడు. బస్సెక్కిందగ్గర్నుండి కాశ్యప్ సెల్‌లో శ్రావ్యతో మాట్లాడుతూనే ఉన్నాడు. భార్య చెప్పిన తాతగారి ఇంటి అడ్రస్ నోట్ చేసుకున్నాడు. దాదాపుగా గంటసేపై మాట్లాడుతూనే ఉన్న కాశ్యప్‌ను పక్క సీట్లోని వ్యక్తి చిరాగ్గా చూసినా పట్టించుకోలేదు. గంట తరువాత సెల్‌లో ఛార్జ్ అయిపోవటంతో సెల్ కబుర్లకు ఫుల్‌స్టాప్ పెట్టక తప్పలేదు కాశ్యప్‌కి. పక్క సీట్లోని వ్యక్తి మాత్రం చాలా రిలీఫ్‌గా ఫీలయ్యాడు.

ఐదున్నరకల్లా బస్ వినుకొండలో ఆగింది. శ్రావ్య రావటానికి ఇంకా టైము పట్టొచ్చు అనుకున్న కాశ్యప్ ఆటోలో శ్రావ్య చెప్పిన అడ్రస్‌కు బయల్దేరాడు.

వరండాలో కూర్చున్న డెబ్బై ఐదేళ్ల వ్యక్తి ఏదో పుస్తకం చదువుకుంటున్నాడు.

"నమస్కారమండి"

కాశ్యప్ పలకరింపుతో తలెత్తి చూశాడా వ్యక్తి.

"ఎవరు"

"నేను కాశ్యప్‌ను"

అయితే ఏమిటన్నట్లుగా చూశాడా వ్యక్తి. కాశ్యప్‌కేం మాట్లాడాలో తోచలేదు. తామొస్తున్నట్లుగా శ్రావ్య చెప్పలేదా అనుకున్నాడు మనసులో. తానొచ్చింది కరెక్ట్ అడ్రస్‌కేనా? అంతలోనే సందేహం.

"ఇది జానకిరామయ్యగారిల్లేనా?"

"అవును. ఆ జానకిరామయ్యను నేనే. మీకేం కావాలి."

శ్రావ్య పెండ్లి సమయానికి జానకిరామయ్యకు చికున్‌గున్యా జ్వరం వచ్చి కాళ్లు, చేతులూ నొప్పులతో పట్టుకుపోవటంతో పెండ్లికి వెళ్లలేదు. భర్తకు సేవలు చేస్తూ ఆయన భార్య సీతమ్మ కూడా ఇంటిపట్టునే ఉన్నది. ఇప్పుడిప్పుడే కాస్త నొప్పులు తగ్గుతున్నాయి. శ్రావణమాసం వచ్చిన తరువాత మంచిరోజు చూసి మనవరాలిని, ఆమె భర్తను పిలిచి బట్టలు పెట్టి పంపించాలనుకున్నాడు. పెండ్లికి వెళ్లకపోవడంతో ఆయన కాశ్యప్‌ను గుర్తుపట్టలేదు.

"నేను మీ మనవరాలి భర్తను" సిగ్గుపడుతూ చెప్పాడు కాశ్యప్.

జానకిరామయ్య అనుమానంగా చూశాడు. ఆ అబ్బాయి ఒంటరిగా తనింటికి రావడమేమిటి? పైగా తనవాళ్లు తనకు కబురు కూడా చేయలేదు. శ్రావ్య కూడా రాలేదు. అతడిది వేరే ఊరని విన్నాడు. ఎవడైనా మోసగాడేమో!

జానకిరామయ్య ఉంటున్న కాలనీలో ఈ మధ్య ఘరానా మోసాలెక్కువయ్యాయి. రకరకాల కంపెనీల తరఫున సేల్స్‌మెన్‌లు వచ్చి ఒంటరిగా ఉన్న ఆడాళ్ల మెడలోని గొలుసులు తెంచుకుపోవటం, ఎవరిదో అడ్రెస్ అడగటానికి వచ్చినట్లుగా నటించి ఇంట్లోవాళ్లకు మత్తు చూపించి దోపిడీకి పాల్పడటం వగైరా మోసాలు వరుసగా జరుగుతుండటంతో కొత్త వ్యక్తులను గడప తొక్కనివ్వటం లేదు.

"నీ వేషాలు నా దగ్గర కాదు. మర్యాదగా బయటకు నడువ్" అన్నాడు జానకిరామయ్య స్వరం పెంచి.

బిత్తరపోయాడు కాశ్యప్. తనకు ఎన్నో మర్యాదలు చేస్తారని ఊహిస్తున్న కాశ్యప్ ఈ అవమానం అసలు ఊహించలేదు.



జానకిరామయ్య అరుపులకు నలుగురు వ్యక్తులు వాకిట్లో నుండి లోపలకు తొంగి చూశారు.

శ్రావ్యకు ఫోన్ చేద్దామంటే సెల్‌లో బ్యాటరీ డౌన్ అయిందాయె. బస్‌లో అంతసేపు సెల్ మాట్లాడినందుకు తనను తాను తిట్టుకున్నాడు కాశ్యప్.

"ఒక్కసారి శ్రావ్యకు మీ ఇంటి నుండి ఫోన్ చేస్తాను" అంటూ లోపలకు నడవబోయిన కాశ్యప్‌ను అడ్డుకున్నాడు జానకిరామయ్య.

## అంతరంగమేమిటో?

ప్రస్తుతం హిందీలోనే ఎక్కువ బిజీగా వున్న జెనీలియాని మీ పెళ్లెప్పుడు అని అడిగామనుకోండి- ఇప్పుడా వూసెందుకండీ? చాలా టైముంది? అంటుంది. సరే కాబోయే వరుడు ఎలా వున్నాడని అడిగినా చెప్పరా? అన్నామనుకోండి- దీనికి మాత్రం ముసిముసిగా జవాబిస్తుంది. 'జీన్సులూ, వెరైటీ దుస్తుల్లాంటివి వేసేసుకుని- మోడర్న్‌గా తయారై నలుగురూ నన్ను చూస్తున్నారా లేదా అని ఆశించే వాళ్లంటే ఆసక్తి లేదు. ఆత్మవిశ్వాసం కలిగి, జీవితం గురించి సీరియస్‌గా ఆలోచించగలిగే వాళ్లు నచ్చుతారు' అంటోంది. అంటే ఏంటబ్బా ఆమె ఉద్దేశం?

"నేను ఇక్కడుండగానే ధైర్యంగా లోపలకు వెళ్లి దోచుకుందామనుకుంటున్నావా? దొంగవెధవా! నడు బయటకి."

కాశ్యప్‌కు కోపం తన్నుకొస్తోంది. తరువాత శ్రావ్య బ్రతిమిలాడినా సరే వీళ్లింట్లో ఉండకూడదు. ఎంత ఖర్చైనా హోటల్ రూం తీసుకోవటం బెటర్.

జానకిరామయ్య అరుపులకు పదిమంది పోగయ్యారు. అందరూ తనను దోషిలా చూస్తుండటంతో చిన్నతనమనిపించింది కాశ్యప్‌కు. త్వరగా అక్కడి నుండి బయట పడాలన్నట్లుగా బయటకి నడిచాడు.

"ఏమైంది" జానకిరామయ్యనడిగారెవరో.

జరిగిందంతా చెబుతున్నాడు జానకిరామయ్య.

"అందరం చేరేసరికి తన పాచిక పారలేదని తప్పించుకుంటున్నాడు. వాడ్ని కదలనీయొద్దు" అన్నారు ఒకరు.

అందరూ కాశ్యప్‌ను చుట్టుముట్టారు.

"నేను దొంగను కాను. నమ్మితే నమ్మండి. లేకుంటే

లేదు" కోపంగా అన్నాడు కాశ్యప్.

"నీవు దొంగవు కాదని ఋజువు చేసుకుని వెళ్లు" అన్నాడు జానకిరామయ్య.

"పోలీసులను పిలిస్తే వాళ్లే తేలుస్తారు" అన్నాడెవరో.

కాలనీలో అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తుల వివరాలు అందిస్తే విచారిస్తామని అక్కడి యస్.ఐ గతంలో చెప్పిన మాటలు అందరికీ గుర్తొచ్చాయి.

"నేను బ్యాంక్ ఉద్యోగిని. ఇవిగో నా ఆర్డర్ కాయితాలు..." అంటూ సూట్‌కేస్‌లో నుండి ఏవో కాగితాలు తీసే ప్రయత్నం చేశాడు కాశ్యప్.

"ఆ కాయితాలు ఒరిజినల్ అన్న నమ్మకమేమిటి? జనాల్ని నమ్మించటానికి నకిలీ పత్రాలు సృష్టించటం మామూలైంది. పోలీసులొస్తే ఆ కాయితాల సంగతి కూడా వాళ్లే చూసుకుంటారు" అన్నాడు జానకిరామయ్య.

కాశ్యప్ గుండె గుభేలన్నది. ఇప్పుడు పోలీసులు విచారణ ఎదుర్కోవాలేమో. తన దగ్గరున్న పత్రాలు చూపించి బయటపడొచ్చు. కానీ కాసేపు నేరస్తుడిలా పోలీస్ స్టేషన్‌లో గడపాలి. శ్రావ్య ఎంతకూ రాదేం. టైం చూసుకున్నాడు. ఇంకాసేపుంటే వీళ్లే దేహశుద్ధి చేసేలా ఉన్నారు.

గుంపులో ఎవరో పోలీసులకు ఫోన్ చేశారు. తానో గంటలో వస్తానని, వేరే పని మీద ఉన్నానని, దొంగ పారిపోకుండా గదిలో బంధించి ఉంచమని సలహా ఇచ్చాడు యస్.ఐ.

తన ఊళ్లో బ్యాంక్ ఉద్యోగిగా ఎంత మర్యాద తనకు. అనవసరంగా డెప్యుటేషన్ వేయించుకుని తప్పు చేశాను. మనసులోనే బాధపడ్డాడు కాశ్యప్.

అప్పుడే గుడి నుండి తిరిగొచ్చిన సీతమ్మ తమ ఇంటి ముందు జనం గుమిగూడి ఉండటంతో కంగారుపడింది ఆయనకేమయిందోనని.

ఏదో మాట్లాడుతున్న భర్తను చూసి స్థిమితపడింది ఆమె. ఏం జరిగిందంటూ భర్తను అడగటంతో జానకిరామయ్య పూసగుచ్చినట్లు జరిగింది చెప్పాడు.

"మనిషిని చూస్తే దొంగవెధవలా లేదు" అన్నది సీతమ్మ. ఆ మాటతో ధైర్యం వచ్చింది కాశ్యప్‌కు.

"వెనకటి కాలంలోలాగా, సినిమాల్లో చూపించినట్లు, దొంగలు గళ్లలుంగీ కట్టుకొని, మసి పూసుకొని, కళ్లకు గంతలు కట్టుకొని ఉండరు. ఇప్పటి దొంగలు దొరబాబులున్నట్లుంటారు" అన్నది పక్కింటి అనసూయమ్మ.

సీతమ్మ కాశ్యప్‌ను వివరాలడగటం మొదలుపెట్టింది. పెళ్లి ఎక్కడ జరిగింది. అత్తమామల పేర్లు, వగైరా అడుగుతుంటే టీచర్ ప్రశ్నకు బదులిస్తున్న విద్యార్థిలా బుద్ధిగా సమాధానమిస్తున్నాడు కాశ్యప్.

"ఇతడు చెబుతున్న వివరాలన్నీ కరెక్టే" అన్నది సీతమ్మ.

"నీ మొహం. నువ్వో తిక్కలదానివి. వచ్చే వెధవలు వివరాలన్నీ తెలుసుకునే వస్తారు. మీలాంటి వాళ్లని ఈజీగా బురిడీ కొట్టిస్తారు" భార్యను కసురుకున్నాడు జానకిరామయ్య.

అంతమందిలో సీతమ్మ ఒక్కతే ఆశాకిరణంలా కనిపించింది కాశ్యప్‌కు. ఆమె ఒక్కతే తనను నమ్ముతున్నది. ఈమె ఇందాకనే వస్తే బాగుండును.

"అమ్మా శ్రావ్యకు కానీ, ఆమె తల్లిదండ్రులకుగానీ ఫోన్ చేయండి. మీకు నిజం తెలుస్తుంది" అన్నాడు కాశ్యప్.

"వాళ్లకు ఫోన్ చేస్తే ఈ అబ్బాయెవరో తెలిసిపోతుంది కదా!" అన్నది సీతమ్మ.

"ఇందాకే చెప్పొచ్చు కదా విషయం" అన్నాడొకరు.

"నేను ఇందాకట్నుండి మొత్తుకుంటున్నాను వాళ్లకు ఫోన్ చేస్తానని. ఒక్కరు నా మాట వింటేనా" అన్నాడు కాశ్యప్ కోపం దిగమింగుకుంటూ.

ఈలోగా ఆ ఇంటిముందు ఆటో ఆగింది. శ్రావ్య దిగి గుమిగూడిన జనాన్ని చూసింది. కాశ్యప్‌ను చూసి సిగ్గుగా నవ్వింది.

"ఏమిటి తాతయ్యా! ఏం జరిగింది?" అన్నది గుంపును చూస్తూ జానకి రామయ్యతో.

"నువ్వేమిటి చెప్పాపెట్టకుండా వచ్చావు. అబ్బాయేడి?"

"నా నోటితో చెప్పించాలనేగా తాతయ్యా. ఏం తెలియనట్లు నటిస్తున్నావు" అన్నది శ్రావ్య కాశ్యప్‌ను పరిచయం చేస్తూ.

"నేను చెబితే విన్నారు కాదు" అన్నది సీతమ్మ భర్తను కోపంగా చూస్తూ.

"ఒక్కసారిగా సర్‌ప్రైజ్ చేయకపోతే ఫోన్ చేసి వస్తే ఏమిటి" మనవరాలిని చూస్తూ అడిగాడు జానకిరామయ్య.

"నాలుగుసార్లు ఫోన్ చేసినా తియ్యవు. అసలు నీకు ఫోన్ ఎందుకు తాతయ్యా. దాన్ని ఎక్కడో పడేస్తావ్. అదేమంటే పొద్దుగూకులూ నాకెవరు చేస్తారంటావు. అసలు సెల్ నానమ్మకు ఇచ్చెయ్యి."

"బాగా చెప్పావు" అన్నది సీతమ్మ మనవరాలి వైపు చూస్తూ.

"ఏమీ అనుకోకు బాబూ" అంటూ బ్రతిమిలాడాడు జానకిరామయ్య.

"ఇక్కడ ఇక ఒక్క క్షణం కూడా ఉండను. హోటల్లో దిగుదాం పద" శ్రావ్య చెవిలో గుసగుసగా చెప్పాడు కాశ్యప్.

ఈలోగా పోలీస్ వ్యాన్ కూడా వచ్చింది.

జరిగింది తెలుసుకుని కాశ్యప్‌ని చూసి నవ్వుతూ వెళ్లిపోయాడు యస్.ఐ. చుట్టూ మూగిన జనం కూడా తమలో తాము నవ్వుకుంటూ వెళ్లారు. జానకిరామయ్య జరిగినదానికి క్షమాపణలు చెప్పి బ్రతిమిలాడడంతో ఇంట్లోకి నడిచాడు కాశ్యప్.

ఆ రాత్రి కాశ్యప్ ద్వారా జరిగినదాన్ని పదే పదే చెప్పించుకొని పగలబడి నవ్వింది శ్రావ్య. "ఆషాఢం అల్లుడుగార్కి మర్యాదలు బాగానే జరిగాయన్నమాట" అన్నది కాశ్యప్‌ని ఉడికిస్తూ.

O



# సమంత షాక్!

నాగచైతన్యతో 'ఏ మాయ చేసావే'లో హీరోయిన్‌గా నటించిన సమంతకి ఆ సినిమా తర్వాత టాలీవుడ్ నుంచి వరసగా ఆఫర్లు వచ్చిపడ్డాయి. అయితే సమంత కనిపించేంత అమాయకురాలేం కాదు. వచ్చిన చాన్సులన్నీ టకటకా ఒప్పేసుకోకుండా ఆచితూచి నిర్ణయం తీసుకుంటోందిట. బ్రహ్మానందం కొడుకు గౌతమ్ హీరోగా గతంలో పల్లకిలో పెళ్లికూతురు అనే చిత్రం వచ్చింది. మళ్లీ ఇన్నాళ్లకి రెండో సినిమా మొదలవుతోంది. అందులో గౌతమ్‌కి జంటగా సమంతని అడిగారట. కానీ మరీ ఇలాంటి చోటా హీరోతో నటించనని నిర్మొహమాటంగా చెప్పేసిందిట సమంత.